01ATP04F_01ATP04F.qxd 04-06-2023 PM 10:45 Page 1





అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 05 జూన్ 2023 పేజీలు : 04


# మేనిఫెస్టో పేరుతో మళ్లీ ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- బాబు చెప్పేవన్నీ పద్దాలే..!
- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- ఈ ఉత్సాహంతో మంత్రి ఉషమ్మను గెలిపించండి

**కళ్యాణదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేనిఫెస్టో పేరుతో ప్రజలను టీడీపీ అధినేత చంద్రబాబు మోసం చేసే కుట్రకు పూనుకున్నారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. ఆదివారం జగనన్న 4 సంవత్సరాల సుపరిపాలన పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసి విజయోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో గెలిచే సత్తా లేక అడ్డదారుల్లో వెళ్తున్నారన్నారు. గతంలో 2014లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదన్నారు. 600 హామీలు ఎక్కడికిపోయాయో తెలియడం లేదన్నారు. కనీసం ఇప్పటికీ వెబ్‌సైట్‌లో కూడా కనపడటం లేదన్నారు. గెలిచే దమ్ము లేక బిజెపి వాళ్ల కాళ్లు మొక్కుతున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ ఒంటరిగానే ఎదుర్కొంటారని, మేము మంచి చేస్తేనే ఓటు వేయండి అని స్పష్టంగా చెబుతున్నామన్నారు. కళ్యాణదుర్గంలో సీఎం వైఎస్ జగన్ ఆశీర్వదించి ఉషమ్మను పంపించారని, కావున ఉషమ్మనుభారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, రాష్ట్ర విద్యా కమిటీ చైర్మన్ సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, పరిశీలకులు ఎమ్మార్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌తోనే సువర్ణ పాలన

- చంద్రబాబును నమొద్దు.. - మంత్రి ఉషాశ్రీ చరణ్..
- కళ్యాణదుర్గంలోనే పోటీ చేస్తే.. నన్ను ఆశీర్వదించండి



మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**కళ్యాణదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త**

రాష్ట్రంలో సీఎం జగన్‌నే సువర్ణ పాలన అందిస్తున్నారని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. ఆదివారం సీఎం జగనన్న సుపరిపాలన 4 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చంద్రబాబు మోసలతో మాయ చేయాలనుకుంటున్నారని దుయ్యబట్టారు. మహానాడు వేదికగా పచ్చి అపద్దాలు చెప్పారని విమర్శించారు. చంద్రబాబు ఎన్నిక కుయుక్తులు వేసినా సీఎం వైఎస్ జగనన్నకు ప్రజల మద్దతు ఉందన్నారు. సీఎం వైఎస్ జగనన్నను ఎన్నో ఇబ్బందులకు గురిచేసినా తట్టుకోగల శక్తి దేవుడు ఇచ్చారన్నారు. ఒంటరిగానే కుట్రలను ఎదుర్కొంటూ రాష్ట్ర అభివృద్ధి చేస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగనన్న నన్ను ఆశీర్వదించి పంపించారని, వచ్చే ఎన్నికల్లో ఇక్కడే పోటీ చేస్తానని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తీవ్ర సంక్షోభంలో వ్యవసాయ రంగం: కాలవ



నాగలి పట్టిన మాజీ మంత్రి కాలవ

**డి.హీరేహాళ్, జూన్ 4 ప్రభాతవార్త**

గడచిన నాలుగేళ్ళ వైకాపా పాలనలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయిందని మాజీ మంత్రి, తెదేపా రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం డి.హిరేహాళ్ మండలం ఎం.హనుమాపురం లో తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ రాయదుర్గం నియోజకవర్గం అబ్జర్వర్ పర్‌హీనాబాను, పార్టీ శ్రేణులు, రైతులతో కలసి ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎద్దుల బండిలో గ్రామానికి సమీపంలో ఉన్న రైతు ఆదినారాయణరెడ్డి పొలంకు చేరుకుని నాగలపట్టి ఏరువాక కార్యక్రమంను ప్రారంభించి వైకాపా ప్రభుత్వంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై కాలవ ధ్వజమెత్తారు. తెలుగుదేశం పాలనలో హితోదికంగా సహయంచేసి అన్నదాతకు అడుగడుగునా అపన్నహస్తం అందించి వ్యవసాయం గిట్టుబాటు అయ్యేవిధ ంగా చంబ్రాబునాయుడు చేస్తే నేటి పాలనలో ఎక్కడా అన్నదాతకు సహాయం చేసే పరాస్థితులు సూన్యమని ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జగన్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో చాలీచాలని మొత్తం ఇస్తోందని తెదుపా పాలనలో అన్నదాత సఖీభవ పథకం కింద అప్పట్లోనే రూ.15వేలు అందించడం జరిగిందన్నారు. తిరిగి తెదేపా అధికారంలోకి వస్తోందని ప్రతి ఏడాది ప్రతి కుటుంబంలో నలుగురైదుగురు రైతులునా ప్రతి రైతుకు రూ.20వేలు ఆర్థిక సాయం ఇస్తాతమని చంద్రబాబునాయుడు మహానాడులో చప్పడం జరిగిందని ఆయన తెలిపారు. రైతు బాగుండాలి, వ్యవసాయం లాభసాటిగా సాగాలని ఈ కార్యమ్రం ఏర్పాటు చేయడమైందని రైతును అన్ని విదాల ఆదుకునేది తెదేపా అని అందుకే తెదేపా అధికారంలోకి రావాలని శాస్త్రోక్తంగా ఈ ఏరువాక కార్యక్రమం ప్రారంభించుకుటున్నట్లు ఆయన తెలిపారు. రైతు బతుకులు బాగుచేసుకోవడానికి అన్నదాతలందరు కలిసి రావాలని తెదేపాకు అండగా నిలువాలని చంద్రబాబునాయుడు ను ముఖ్యమంత్రిని చేయాలని ఆయన ఏరువాక ప్రారంభం అనంతరం అన్నదాతలకు కాలవ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నాగళ్ళి రాజు, మండల భూత్ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు మొండి మల్లికార్జున, గంగాధర, రాయదుర్గం మండల తెదేపా కన్వీనర్ హనుమంతు, మాజీ మార్కెట్‌యార్డ్ వైస్‌ఛైర్మెన్ రామాంజనేయులు, తెదేపా మండల కార్యదర్శి కల్యం తిప్పేస్వామి, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్ బండి భారతి, అనంతపురం పార్లమెంటు విభాగం సభ్యులు మిద్దింటి రాఘవేంద్ర, డి.హిరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు, రాయదుర్గం టౌన్, రాయదుర్గం మండలాల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

# బదిలీ ఆపేందుకు పైరవీలు



- అనంత తహశీల్దార్ కార్యాలయంలో ఓ సీనియర్ అసిస్టెంట్ లాబీయింగ్
- ఆయన హయాంలో 80 రికార్డులు గల్లంతు

సమాచార హక్కు చట్టానికి తూట్లు - ఉన్నతాధికారులకు తప్పడు నివేదికలు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 4, ప్రభాతవార్త**

అనంతపురం తహశీల్దార్ కార్యాలయంలో ఓ సీనియర్ అసిస్టెంట్ తనకు వచ్చిన బదిలీని ఎలాగైనా ఆపాలని పైరవీలు చేస్తున్నట్టు సమాచారం. రాష్ట్ర స్థాయిలో ఆ బదిలీని ఆపి తహశీల్దార్ కార్యాలయంలోనే మళ్లి తిష్టవేసేందుకు యత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఆయన హయాంలో ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరు అవుతున్నాయి. ఏదైన సమస్యపై కలెక్టరు నుంచి ఉన్నతాధికారుల వద్దకు రైతులు రావడం, ఆయన తహశీల్దార్ సిబ్బందికి ఈ సమస్యను పరిష్కరించమని చెప్పడం పరిపాటిగా మారింది. పైస్థాయి అధికారులు చెప్పిన తర్వాత కూడా తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పట్టించుకోవడం లేదు. ఇంకా సమాచార హక్కుచట్టం కింద దరఖాస్తులు కుప్పలుతెప్పలుగా పేరుకుపోతున్నాయి. తహశీల్దార్ కార్యాలయంలో చాలా రికార్డులు గల్లంతు అయ్యాయి. ఈ మధ్యకాలంలో విలువైన భూములకు సంబంధించిన 80కి పైగా రికార్డులు గల్లంతు అయ్యాయి. అవి ఎక్కడ ఉన్నాయి..? ఎలా మాయం అయ్యాయి...? అన్నది మిస్టరీగా మారింది. తహశీల్దార్ కార్యాలయంలో కొందరు సీనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు పంపించి కాలయాపన చేస్తూ వస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు కాళ్ల అరిగేలా తిరుగుతున్నారు. పైగా గ్రీవెన్స్‌డేలో స్పందన అర్జిలకు ప్రతిస్పందన లేదు. రికార్డులలో నమోదు చేయడం లేదు. ఎన్ని అర్జిలు వచ్చాయి..? ఎన్ని పరిష్కారమయ్యాయి..? అన్న సమాచారం తహశీల్దార్ కార్యాలయంలో ఉండడం లేదు. ఆన్‌లైన్ ప్రక్రియ ఎప్పుడో మరిచిపోయారు. ప్రధానంగా రికార్డు గదుల నిర్వహణ కొన్ని నెలలుగా అధ్వానంగా ఉంది. సమాచార హక్కు చట్టం కింద వచ్చిన అర్జిలు కుప్పలుతెప్పలుగా పేరుకుపోయాయి. తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఓ ఉద్యోగికి మే 31వ తేదీన కలెక్టరేట్ నుంచి బదిలీ ఆర్డరు వచ్చింది. అనంతపురం నుంచి కూడేరు తహశీల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. కానీ వాటిని ఎలాగైనా ఆపాలని పైరవీలు చేస్తున్నట్టు సమాచారం. రాష్ట్ర స్థాయిలో లాబీయింగ్ చేసి ఆ బదిలీని ఎలాగైనా అడ్డుకోవాలని యత్నిస్తున్నట్టు తెలుస్తోంది.

**80 రికార్డులు మాయం...?**

ఓ సినియర్ అసిస్టెంట్ నిర్వాహకంతో రికార్డు గదుల నిర్వహణ పూర్తిగా చెడిపోయింది. డబ్బులిచ్చిన వారికి మాత్రమే కావాల్సి న సమాచారం ఇస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. గతంలో పదోన్నోతిపై వచ్చిన ఓ సీనియర్ అసిస్టెంట్ హయాంలో సుమారు 80 రికార్డులు మాయం అయ్యాయి. దీనిపై పెద్దఎత్తున ఫిర్యాదు కూడా కలెక్టరుకు వెళ్లాయి. గ్రీవెన్స్‌డేలో కూడా చాలా మంది బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మధ్యకాంలో విలువైన భూములకు చెందిన 80 రికార్డులు మాయం అయ్యాయి. గతంలో పదోన్నతిపై వచ్చిన సీనియర్ అసిస్టెంట్ హయాంలోనే ఎక్కువగా రికార్డులు గోల్‌మాల్ జరిగినట్టు సమాచారం. రాచానపల్లి భూవ్యవహారంపై బాధితులు ఏప్రిల్ 29వ తేదీన కలెక్టరేట్‌లో అర్జి సమర్పించారు. సర్వే నెంబరు 145-5లో 5 ఎకరాలు, 164-2లో 5 ఎకరాలు, 161-1లో 1.14 ఎకరాల భూములకు సంబంధించిన రికార్డులు గల్లంతు అయ్యాయి. ఈ భూములు అసైన్‌మెంట్ కాకనే ఇతరులకు నిబంధనలకు విరుద్దంగా కేటాయించారని, వాటిని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని కోరుతూ గ్రీవెన్స్‌డేలో అర్జి సమర్పించారు. కానీ దానికి సంబంధించిన ఫైలు మాయం చేయడంతో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లో ఉండిపోయాయి. అన్యాక్రాంతం చేసి యథేచ్ఛగా ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నా సంబంధిత అధికారులు ఏమీ తెలియనట్టు నటిస్తున్నారు. కందుకూరు సర్వే నెంబరు 150-1కు సంబంధించి 2007 సంవత్సరంలో ఎవరెవరికి భూపంపిణీ చేశారో ఆ రికార్డు వివరాలు కావాలని గతంలో కలెక్టరుకు గ్రీవెన్స్‌డేలో బాధిత రైతులు అర్జి సమర్పించారు. ఈ సమస్యపై కొన్ని నెలలుగా తిరుగుతున్నా ఆ సీనియర్ అసిస్టెంట్ పట్టించుకోలేదు. ఆ సమయంలో 24 పేజీల రికార్డు ఉందని, ఇస్తామని నమ్మబలుకుతూ కాలయాపన చేశారు. చివరకు ఫైలు దొరకలేదని ఆ రైతులకు కసురుకుంటూ సమాధానం చెప్పారు.

**సమాచారం కోసం వస్తే దురుసుప్రవర్తన :**

ఎంతో మంది రైతులు, ప్రజలు సమాచారం కోసం వచ్చేవారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకునేవారు. వారి పట్ల ఆయన దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలున్నాయి. పైగా సమాచారం హక్కుచట్టంను కించపరిచేలా మాట్లాడారని కొంత మంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక ఆరోపణల నేపథ్యంలో రికార్డు నిర్వహణ నుంచి సమాచారహక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించే విభాగానికి పంపినా ఆయన తీరులో మార్పురాలేదు. సమాచార హక్కు చట్టం కింద వచ్చిన అర్జిలు చాలా వరకు మాయం అవుతున్నాయి. వచ్చిన అర్జిని చూసే దిక్కు ఉండదు. ఆ సీనియర్ అసిస్టెంట్ మాత్రం తనకు ఇష్టం ఉన్న ఫైలును చూడడం, పైసలు ఇవ్వకుంటే పక్కన పట్టేయడం జరుగుతోంది. ఇలా వందల అర్జిలు పేరుకుపోయాయి. కొంత మంది తమకు వివరాలు ఇవ్వాలని గట్టిగా అడిగితే అర్జి మాయం అయ్యిందని, మరో అర్జి ఇవ్వాలని కాలయాపన చేస్తూ వస్తున్నారు. దీంతో సమాచార హక్కు చట్టం లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి.

**కాసులు కురిపిస్తున్న చుక్కల భూముల వ్యవహారం :**

చుక్కల భూముల వ్యవహారం ఏదైన తహశీల్దార్ కార్యాయలానికి వస్తే ఓ సీనియర్ అసిస్టెంట్ దాన్ని ఆసరాగా చేసుకుని పండుగ చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దానికి సంబంధించిన ఫైలు పంపాలంటే అడిగిన పైసలు ఇవ్వాల్సిందే. లేదంటే రైతులు కాళ్ల అరిగేలా తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తహశీల్దార్ కార్యాలయంలో జరిగే వ్యవహారాలను చక్కబెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇక్బాల్‌కు మద్దతుగా ముస్లింల భారీ ర్యాలీ

- సిఎం జగన్ స్పందించాలని వినతి



ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

**హిందూపురం, జూన్ 4 ప్రభాతవార్త**

తెలుగుదేశంపార్టీ కంచుకోటను బద్దలు కొట్టే సత్తా ఎంఎల్‌సి ఇక్బాల్‌కే వుందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి టికెట్ ఇక్బాల్‌కు కేటాయిం చాలని కోరుతూ ఆదివారం ఉదయం హిందూపురంలో ముస్లింమైనార్టీలు భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆల్‌హిలాల్ ఈద్గా మైదానం నుండి ర్యాలీ చేపట్టారు. అంబేద కర్ సర్కిల్, గాంధీచౌక్ మీదుగా ప్రదర్శన కొనసాగింది. వివిధ మసీదుల నుండి మతపెద్దలు, అదే వర్గానికి చెందిన మహిళలు ప్లకార్డులు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. నాలుగేళ్లపాటు హిందూపురంలో కష్టపడి పనిచేసిన ఇక్బాల్‌కే టికెట్ ఇవ్వాలని, ముస్లింల మనోబావాలను గౌరవించాలని తదితర నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించారు. సిఎం జగన్ పాలనను కీర్తిస్తూ డిజె పాటలతో, వైసిపి జెండాలు పట్టుకుని హోరెత్తించారు.

అనంతరం ముస్లింమతపెద్దలు కలీముల్లా, హిమయూన్, తదితరులు మీడియాతో మాట్లాడారు. కొద్ది రోజులుగా హిందూ పురంలో ఇక్బాల్‌కు కాకుండా వేరేవారికి టికెట్ ఇస్తారన్న ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ముస్లింల పక్షపాతిగా గౌరవించే సిఎం జగన్ తగిన న్యాయం చేసి ఇక్బాల్‌కే టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మండలం, నియోజకవర్గంలో వైసిపికి స్థానాలు ఎక్కువ వచ్చేలా ఆయన కృషి చేశారని ప్రజలందరితో కలిసి మెలిసి చొచ్చుకపోయారన్నారు. ఇలాంటి సమయంలో మరొకరికి టికెట్ ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. అవసరమైతే ఇక్కడి నుండి విజయవాడకు ముస్లిం మైనార్టీలు పెద్దసంఖ్యలో తరలివెళ్లి సిఎం జగన్‌ను కలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు రోషన్‌అలి, అయూబ్, ఆర్‌కె ఖలీల్, మన్సూర్‌ఖాన్, లతీఫ్‌సేట్, తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి మద్దతుగా మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, పలువురు కౌన్సిలర్లు, చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం పట్టణానికి చెందిన ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.

# సమాజ శ్రేయస్సుకోసమే హనుమాన్‌శోభాయాత్ర

- శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యులు శ్రీవిశ్వప్రసన్న తీర్థ స్వామిజీ
- కన్నులపండువగా హనుమాన్ శోభాయాత్ర - భక్తజన సంద్రంగా పెనుకొండ



హనుమన్ ఉత్సవ విగ్రహం



మాట్లాడుతున్న స్వామిజీ

**పెనుకొండ జూన్04 ప్రభాతవార్త**

సమాజ శ్రేయస్సు కోసమే హనుమాన్ శోభాయాత్ర అని శ్రీరామజన్మబూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యులు శ్రీవిశ్వప్రసన్న తీర్థ స్వామిజీ అన్నారు. పెనుకొండలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్‌శోభాయాత్ర ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణం సమీపంలోని శ్రీకృష్ణదేవరాయ నకూడలిల్లో త్రిపురా రిసార్ట్ అధినేత గోపినాథ్ స్వామీజీకి ఘన స్వాగతం పలికారు. రిసార్ట్‌లో స్వామిజీకి ప్రత్యేక ఆహ్వానం పలికి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం వైజంక్షన్‌లోని కొత్తూరు ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామిజీ ప్రత్యేక పూజలు, గోపూజ నిర్వహించారు. వెండి రథంలో ఉత్సవ విగ్రహం, స్వామిజీలతో యాత్ర ను ప్రారంభించారు. వేలాదిమంది భక్తుల మధ్య జైశ్రీరాం, జైహనుమాన్ అంటూ నినాదాలు చేస్తూ భక్తి పారవశ్యంలో యాత్ర సాగింది. ఆర్టీసీ బస్‌స్టేషన్, దర్గాసర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ఊరువాకిలి ఆంజనేయస్వామి దేవాలయంకు చేరుకుంది. శ్రేష్ట యతిపుంగవులు ఊరువాకిలి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం భోగసముద్రం చెరువు వద్ద వెలసిన మహాధ్యాన యోగేశ్వర మూర్తికి మాల్యార్పణం సమర్పించారు.

**హిందూవులంతా ఒక్కటే :** హిందూవులంతా ఒక్కటేనని శ్రీ విశ్వ ప్రసన్నతీర్థస్వామిజీ అన్నారు. ఇలాంటి భక్తి కార్యక్రమాల ద్వారా హిందూవులంతా కలసి ఐక్యంగా ఉండాలన్నారు. హనుమాన్ శోభాయాత్ర నిర్వహించడం ద్వారా మన సాంప్రదాయాలకు చిహ్నంగా భావించాలన్నారు.

**ఆకట్టుకున్న సంస్కృతిక కార్యక్రమాలు..:** హనుమాన్ శోభాయాత్ర నేపథ్యంలో నిర్వహకులు పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆంజనేయస్వామి వేషధారణ, డిజే, తదితర కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పురవీదులన్ని హనుమాన్ జెండాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సభ ప్రాంగణం వద్ద విద్యుత్తుత్ దీపాలంకరణ అందరిని ఆకట్టుకుంది.

**భక్తులకు అన్నదానం :** యాత్ర సందర్భంగా వేలాది మంది భక్తులకు తిపురారిసార్ట్ అధినేత గోపినాథ్ అన్నధానం ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ భక్తి పారవశ్యంతో అన్న ప్రసాధాన్ని స్వీకరించారు.

మిగతా 3లో...

# ఐక్యూ సినిమా చిత్రీకరణ పివికెకె కళాశాలలో చేయడం మాకెంతో గర్వకారణం



ఐక్యూ సినిమాను చూసి వస్తున్న పల్లె వెంకటకృష్ణ కిషోర్‌రెడ్డి తదితరులు

- పివికెకె ఇన్‌స్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సీఈఓ పల్లె వెంకటకృష్ణ కిషోర్‌రెడ్డి
- అందరూ చూడదగ్గ సినిమా ఇది : కేరళ మాజీ డిజిపి శంకర్‌రెడ్డి
- సినిమా మళ్ళీ మళ్లీ చూడాలని ఉంది : మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి
- కుటుంబ సభ్యులతో కలిసి ఐక్యూ సినిమా తిలకించిన పల్లె కుటుంబ సభ్యులు

**అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో**

ఐక్యూ సినిమా చిత్రీకరణ మొత్తం అనంతపురం కేంద్రంలోని పివికె ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆ కళాశాల సీఈఓ పల్లె వెంకటకృష్ణ కిషోర్, ఆయన సతీమణి పల్లె సింధూర రెడ్డిలు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని శాంతి థియేటర్‌లో ప్రదర్శిస్తున్న ఐక్యూ సినిమాను మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డితోపాటు ఆయన తనయుడు పల్లె క ఇషోర్, కోడలు పల్లె సింధూర్‌రెడ్డి, పల్లె కిషోర్ మామ కేరళ మ ఆజీ డిజిపి శంకర్‌రెడ్డి దంపతులు వారి మనుమడు వియాన్స్ మనుమరాలు విన్స్‌తోపాటు పివికెకె కళాశాల ప్రిన్సిపాల్స్, సిబ్బంది కలసి సినిమాను తిలకించారు. ఐక్యూ సినిమాను ఇప్పటికే మూడు సార్లు చూశానని మళ్లీ మళ్లీ చూడాలనిపించే విధంగా ఈ సినిమా అద్భుతంగా ఉందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. ఈ సినిమాలో కలెక్టర్ పాత్ర పోషించిన తన తండ్రి మాజీ మంత్రి డా.పల్లె రఘునాథరెడ్డితో పోలీస్ కమిషనర్ సినీ నటుడు సుమన్, హోంమంత్రిగా క ఆయ గూరల లక్ష్మీపతి, ప్రిన్సిపాల్‌గా చిన్న పిల్లల డాక్టర్ హరిప్రసాద్, ఆయన అసిస్టెంట్‌గా రాయల్ మురళీ ఎంతో అద్భుతంగా వారి పాత్రలు పోషించారని పల్లె కృష్ణ కిషోర్ కొనియాడారు. పివికెకె ఇంజినీరింగ్ కళాశ్శాలలో మొత్తం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తి చేసుకుని నేడు రాష్ట్రంలోని 99 థియేటర్లలో చిత్ర ప్రదర్శనలు, చేసుకోవడం ఎంతో గర్వించ దగ్గ విషయం అన్నారు. ఈ చిత్ర నిర్మాత కాయ గూరల లక్ష్మీపతి, దర్శకుడు ఘాట్కాచలం, చిత్ర యూనియన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా కేరళ మాజీ డిజిపి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనలు తీసుకుని అందరిని ఆకట్టుకునేలా ఈ సినిమా చిత్రీకరణ చేయడం అద్భుతమైన చిత్రంగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. ఈ సినిమా ఏపిలోనే కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళలో కూడా ప్రదర్శిస్తుండడం చిత్ర నిర్వహకులు పనితీరుకు నిదర్శనం అన్నారు. ఇలాంటి మంచి సినిమాలు యువతి యువకులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. భశిష్యత్తులో మరెన్నో సినిమాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మరి ముఖ్యంగా అనంతపురం జిల్లాలో చిత్రీకరణ జరుపుకుని అటు సినిమా రంగంలోనే కాకుండా ఇటు రాష్ట్ర అభివృద్ధిలో పర్యటక రంగంలో ఒక నాంది కావాలని ఆయన ఆకాంక్షించారు.

04ATP04_04ATP04.qxd 04-06-2023 PM 10:40 Page 1



# వైసీపీ సర్కార్ నుంచి రైతును కాపాడుకోవాలి

## - అందుకే చంద్రబాబు వ్యవసాయానికి అధిక ప్రధాన్యం ఇస్తున్నారు - ప్రతి రైతు సంతోషంగా ఉండాలన్నదే టిడిపి ధ్యేయం - పరిటాల శ్రీరామ్ ఆధ్వరంయలో ఉత్సాహంగా ఏరువాక - బత్తపల్లి మండలం రామాపురంలో పండుగ వాతావరణం

అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో

వైసీపీ ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అసలే కష్టాల్లో ఉన్న రైతాంగానికి ఇది మరింత శాపంగా మారిందని పరిటాల శ్రీరామ్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రువాక కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో శ్రీరామ్ ప్రారం భించారు. బత్తలపల్లి మండలం రామాపురం గ్రామంలో ఆదివారం శ్రీరామ్ రైతులతో కలిసి ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా పొలాల్లో నేలతల్లికి, అలాగే కాడెద్దులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రైతులతో కలిసి వేరుశనగ విత్తన సాగును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామానికి చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ఒకప్పుడు రైతు అంటే.. అన్నం పెట్టే వ్యక్తిగా దేశం గౌరవించేదన్నారు. కానీ రైతుకు వ్యవసాయం భారంగా మారి.. పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లి కూలీలుగా మారుతున్నారన్నారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో రైతులకు వ్యవసాయం భారంగా మారుతోందన్నారు. గతంలో రైతులు పంట నష్టపోతే.. ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సూరెన్స్ క్రమం తప్పకుండా వచ్చేదన్నారు. కానీ నేడు అలాంటి పరిస్థితి లేదన్నారు. మరోవైపు అనంతపురం జిల్లాకు డ్రిప్, స్ప్రింక్లర్లు వంటి అత్యాధునిక సాగు విధానాలను చంద్రబాబు తీసుకొచ్చి వాటిని రైతులకు అందించారన్నారు. రానున్న రోజుల్లో పూర్తి మేనిఫెస్టో రైతులకు పూర్తి ప్రాధాన్యం ఇస్తార న్నారు. అలాగే ఏరువాక ప్రారంభం సందర్భంగా రైతుల ంతా సంతోషంగా పంటలు సాగు మొదలు పెట్టాలని, వర్షాలు బాగా కురవాలని శ్రీరామ్ ఆకాంక్షించారు.



ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# వాల్మీకి బిడ్డలకు ప్రతిభా పురస్కారం

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి కళ్యాణదుర్గం మండపం రుద్రంపేట బైపాస్‌లో 2022-23 అకాడమిక్ సంవత్సరంలో 10వ తరగతిలోనూ ఇంటర్ మొదటి రెండవ సంవత్సరాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన 230 మంది వాల్మీకి విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను డాక్టర్ ఆర్‌సి అక్కులప్ప అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కావల శ్రీనివాస్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ మానికింద లిఖిత మాజీ చైర్మన్‌పామిడి వీర, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఆదినారాయణ, బెల్ డైరెక్టర్ పార్థసారథి బిజెపి పార్టీ గోరంట్ల చంద్ర బిజెపి పార్టీ పుట్టపర్తి వైఎస్‌ఆర్‌సిపి కన్వీనర్ గంగాద్రి, కార్పొరేటర్ కొగటం రవి, ఆదినారాయణ, సాకే నరేష్, పుట్టపర్తి వాల్మీకి ఉద్యోగులు సంఘం నాయకులు జయరాం, చంద్ర తదితరులు పాల్గొన్నారు. కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. సమాజంలో అన్నిటికంటే విలువైనది విద్య అని ఆ విద్యను అందిపుచ్చుకోవడంలో వాల్మీకి జాతి బిడ్డలు ముదుం డాలని వాల్మీకి ఏ విధంగా అయితే సమాజానికి ఆదర్శ పురుషుడుగా నిలిచాడో మీరు కూడా అదే విధంగా ఉండాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ.. వాల్మీకి జాతిలో ఇలాంటి ఆణిము త్యాలను సన్మానించడం మా బాధ్యత అని వాల్మీ కి చేసిన సన్మార్గంలో ప్రయాణించి ఉన్నత శిఖరాలు చేరుకో వాలని విద్యార్థులు ఇలాంటి అవకా శాలు ఉపయోగించుకుని మ రింత ఉన్నత స్థితికి ఎదగాలని తెలియజేశారు.



230 మందికి ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

# రైతుల సంతోషమే తెలుగు దేశం పార్టీ ముఖ్య లక్ష్యం

## - గార్లదిన్నె మండల ముంటిమడుగు కొత్తపల్లి గ్రామంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు - ముఖ్య అతిథిగా హాజరైన యువనేత ముంటిమడుగు కేశవరెడ్డి

గార్లదిన్నె, జూన్ 4 ప్రభాతవార్త

గార్లదిన్నె రైతులు సంతోషం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు ముం టి మడుగు కేశవరెడ్డి బుక్కరాయసముద్రం మాజీ జడ్పిటిసి రామలిం ారెడ్డి గార్లదిన్నె మండలం ముంటిమడుగు కొత్తపల్లి గ్రామంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముంటిమడుగు కేశవరెడ్డి నాగలి పట్టి సేద్యం చేసి పొలం దున్ని రైతులకు మంచి జరగాలని మంచి పంటలు పండాలని రైతులకు ఏరువాకకు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగు రానున్న ఎన్నికల్లో రైతులు కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నదాత పథకం కింద 20 వేలు రూపాయిలు సహాయము ప్రకటించడం సంతోషంగా ఉందని రైతులు అన్ని విధ్యాలుగా అండగా ఉండే పార్టీ తెలుగు దేశం పార్టీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు జయరాం ఇట్లూరు సుంకవడ్డే వన్నూరు బాబయ్య కేశవాపురం అంజి, ఎంపిటిసి సురేంద్ర నాథ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి శేఖర్ నాయుడు డాబా జగదీష్ మొండి మడుగు కొత్తపల్లి గంగాధర్, నారపరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.



ఏరువాక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా గాదెం దేదీప్యరెడ్డి వర్ధంతి వేడుకలు

కదిరి, జూన్ 4 ప్రభాతవార్త

ప్రముఖ వైద్యురాలు దేదీప్య రెడ్డి 2వ వర్ధంతి వేడుకలను ఆదివారం నల్లచెరువు మండల పరిధిలోని కమ్మ వారి పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి దాదెం శివారెడ్డి, శ్యామల్మమ, మధుసూధన్‌రెడ్డిలు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. దైవ సన్నిధికి చేరి రెండేళ్లు గడుస్తున్నా మీ జ్ఞాపకాలు వెంటాడుతున్నాయని వారు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, విజ్జి, శరణ్య, కుషల్ తదితరులు పాల్గొన్నారు.



గాదెం దేదీప్య రెడ్డి

# జోరుగా ఏరువాక





ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీడీపీనేతలు


అనంతపురం అర్బన్, జూన్ 4 ప్రభాతవార్త

జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అనంతపురం ఇన్‌చార్జ్ ప్రభాకర్‌చౌదరి సూచనల మేరకు నారాయణ పురం పంచాయితీలోని నాగిరెడ్డి పల్లె గ్రామంలోని పొలంలో ఏరువాక సందర్భంగా పొలంలో ఎద్దులతో కాడికట్టి టెంకాలు కొట్టి పూజలు చేసి పొలం దున్నడము జరిగింది. అదే సందర్భంగా వరికుప్పలను కొట్టి వడ్లను వేరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం రైతు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రాయల్ రఘు ఆధ్వర్యంలోనిర్వహించారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ పరిశీ లకులు రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులునాగరాజు, జిల్లా అధికార ప్రతి నిధులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్ నగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, నగర మహిళ అధ్యక్షురాలు విజయశ్రీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూర్వకాలం నుంచి మనపెద్దలు వ్యవ సాయం చెయ్యాలి అంటే ముందుగా ఏరువాక పౌర్ణమిరోజు ఎద్దులకు పూజలు చేసి కాడికట్టి పొలాలను దుక్కిదున్ని సేద్యంచేసేవారు అదే బాటలో ఈ రోజుకూడా నాగిరెడ్డి పల్లె పొలాలలో పూజలు చేసి వ్యవసాయపనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం అధికార ప్రతినిధి తేజశ్విని, మాజీ కార్పోరేటర్ సరళ, ముక్తియార్, కూచి హరి బంగి నాగ గోపాల్‌గౌడ్, మార్కెట్ మహేష్, ఒన్నూరు, డైమండ్ రఫి, జెయం బాషా పూల బాషా, వసుందర, వరలక్ష్మి, వెంకటలక్ష్మి, కృష్ణవేణి, మహేశ్వరి, చెరుకుతోట పవన్, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంతోషమే తెలుగుదేశంపార్టీ లక్ష్యం

నార్పల రూరల్, జూన్ 4 ప్రభాతవార్త

రైతుల సంతోషమే తెలుగుదేశంపార్టీ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు పేర్కొన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిల సూచన మేరకు మండలంలోని బండ్లపల్లి గ్రామంలో ఆలం వెంకటనరసా నాయుడు నాగలిపట్టి సేద్యం చేసి పొలం దున్ని ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైతులకు మంచి జరగాలని పంటలు బాగా పండాలని రైతులు అందరికి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతులను భూదేవి, వరుణుడు కరుణించి సుఖ సంతోషాలతో వుండాలని ఆ దేవున్ని కోరుకుంటూ రానున్న ఎన్నికల మేని ఫెస్టోలో రైతుల కోసం తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నదాత పథకం కింద 20 వేల రూపాయలు సహాయం ప్రకటించడం సంతోషంగా వుందన్నారు. రైతులకు అన్ని విధాలుగా అండగా వుండే పార్టీ తెలుగుదేశంపార్టీ అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎర్రినాగప్ప, సర్పంచు వెంకటనారాయణమ్మ, సుధాక ర్‌రెడ్డి, సాంబశివారెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ మల్లిరెడ్డి, శివారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు తలారి కుళ్లాయప్ప, పిఎల్ లక్ష్మినారాయణ, మాజీ ఎంపిటిసి రాఘవ నాయుడు, తెలుగుయువత చంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.



పొలం దున్నుతున్న ఆలం వెంకటనరసానాయుడు

# కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ కమిటీ మెంబర్‌గా రాకెట్ల రామాంజినేయులు

అనంతపురం రూరల్,జూన్04ప్రభాతవార్త:

కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అనంత జిల్లా కమిటీ నెంబర్‌గా అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌కు చెందిన రాకెట్ల రామాంజనేయులులను ఆ సంఘం చైర్మన్ పురుషోత్తం ప్రతిపాధించడంతో ఆయన ప్రతిపాదన మేరకు అనంత జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ కమిటీ నెంబర్‌గా రాకెట్ల రామాంజ నేయులులను ఎంపిక చేయడంతో జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పురుషోత్తం మాట్లాడుతూ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ కమిటీ నెంబర్‌గా రాకెట్ల రామాంజనేయులులను ఎంపిక చేయడం జరిగిందని అనంత జిల్లాలో గల కుమ్మరి కులస్థుల సమస్యలను జిల్లా, రాష్ట్ర కమిటీ దృష్టికి తీసు కవచ్చి వాటిని పరి ష్కరానికి కృషి చేయాలని రాకెట్ల రామాంజనేయులు కృషి చేయాలని చైర్మన్ పురుషోత్తం కోరారు. ఈ సంద ర్భంగా రాకెట్ల రామాంజనేయులు మాట్లాడుతూ నేను వైకాపాలో చురుకుగా చేస్తున్న సేవలను గుర్తించి నామీద నమ్మకంతో కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పురుషోత్తం,జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ జిల్లా కమిటీ నెంబర్‌గా ఎంపిక చేయాడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనంత జిల్లాలో గల కుమ్మరి కులస్థుల సమస్యల పై పోరాటం చేసి వారి సమస్యలను జిల్లా, రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకపోవడం జరుగుతుందన్నారు. నా ఎంపికకు సహకరించిన సంఘం చైర్మన్ పురు షోత్తం,జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి,జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి నాగరత్న, అనంత జిల్లా,రూరల్ మండలంలోని వైకాపా నాయకులకు, కుమ్మరి కులస్థులకు అందరికి కృతజ్ఞతాలు తెలియజే యడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తోగాట కార్పొరే షన్ డైరెక్టర్ పూజారి ప్రభావతి, గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్,ఎంపిటీసి గౌస్,వైకాపా నాయకులు పూజారి రామ్మోహన్, ఉట్టీబా లక్ష్మకృష్ణ,కుమ్మరి శాలివాహన కమిటీ నెంబర్ అనిల్‌కుమార్, జిల్లా బిసి వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నియమాక పత్రం అందు కుంటున్న రాకెట్ల రామాంజనేయులు

# ఎస్‌పి బాలు సంగీత విభావరి




పాటలు పాడుతున్న దృశ్యం



కార్యక్రమానికి హాజరైన ప్రజలు, సంగీత ప్రియులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త : పద్మశ్రీ ఘంటసాల సంగీత కళాభారితి అధ్యక్షులు సుగుమంచి సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి జి.శ్రీరాములు ఆధ్వర్యంలో ఎస్‌పి బాలసుబ్ర హ్మణ్యం 77 జయంతి సందర్భంగా ఎస్‌పి బాలు సంగీత విభావరి కార్యక్ర మాన్ని ఆదివారం నగరంలోని అనంతపురం క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ ఎం.సాయిరామ్ ముఖ్య అతిథిగా హాజరై ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డీఈఓ రవికాంత్, రమణ పలు పాటలు పాడటం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం అతిథిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంగీత కళాకారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

అనంతపురం, జూన 4 ప్రభాతవార్త

దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డికె.నాగరాజు అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షులుగా అంపావ తి కృష్ణమూర్తి, ప్రధాన కార్దయ ర్శిగా పోసా రామచంద్రయ్య, కోశాధికారిగా డి ఎ. శ్రీనివాసులుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలియ జేశారు.

# జీడిపల్లి ముంపు బాధితులకు రూ.82.12 కోట్ల పరిహారమివ్వండి

## -మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిను విన్నవించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూన్ 4 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని బెలుగుప్ప మండలం జీడిపల్లి రిజర్వాయర్ ముంపు బాధితులకు రీ హ్యాబిటేషన్ అండ్ రీ సెటిల్‌మెంట్ (ఆర్ అండ్ ఆర్) పథకం కింద పునరావాసం కల్పించేందుకు ప్రతిపాధిత 82.12 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిను ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి విన్నవించారు. ఆదివారం కళ్యాణదుర్గంలో జరిగిన విజయోత్సవ సభలో పాల్గొనేందుకు మంత్రి వెళుతున్న సమయంలో ఆయన్ను కాలువపల్లివద్ద కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లా డుతూ దివంగత సీయం వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో జీడిపల్లి గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువపై రిజర్వాయర్ నిర్మాణం జరిగిందన్నారు. రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పరిహారం చెల్లించడానికి నిధులు విడుదల చేయాలని ఇదివరకే అనేకమార్లు కలెక్టర్‌ను కోరామన్నారు. దశాబ్ధ కాలంగా రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు కాలేదని రైతులకు వన్ టైం సెటిల్‌మెంట్ కింద 82.12 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయా లని మంత్రిని కోరామని ఆయన వివరించారు.



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికు వినతిపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

# జిల్లాలోనే కొనసాగేందుకు డీడీ తీవ్ర ప్రయత్నం...!

## జాయిన్ కాకుండా రెండు రోజులు ఆగాలని నూతన డీడీకి చెప్పిన వైనం - ముఖ్య ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలతో విజయవాడకు ప్రయాణం - ఇదీ బదిలీ అయిన అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ తీరు

అనంతపురం న్యూటౌన్, జూన్ 4 ప్రభాతవార్త

ఆ డీడీని నాలుగు రోజుల క్రితమే ప్రభుత్వం బదిలీ చేసింది. కానీ ఆయన బదిలీ అయిన ప్రాంతానికి వెళ్ళకుండా తిరిగి ఇక్కడే కొనసాగేందుకు తీవ్ర ప్రయ త్నాలు చేస్తున్నట్లు ఆ శాఖ ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ముఖ్య ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలతో విజయవాడకు వెళ్ళి అక్కడ నుంచి పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ వై.విశ్వమోహన్‌రెడ్డి దాదాపు మూడున్నర సంవత్సరాలుగా జిల్లాలో విధులు నిర్వర్తించారు. ఈయనపై అనేక ఆరోపణలున్నాయి. దీంతో ఆయన్ను సాధారణ బదిలీల్లో శ్రీ కాకుళం జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఈనెల 1వ తేదీ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈయన తనకు బదిలీ వస్తే వెళ్తానని ఇది వరకు చెప్పి...బదిలీ ఉత్తర్వులు వచ్చిన తర్వాత రూట్ మార్చి ఇక్కడే కొనసాగేందుకు నిర్ణయించుకుని తిరిగి ఉత్తర్వులు తెప్పించుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారని సమాచారం. అనంతపురం నగరంలోని ఓ ఎస్సీ హాస్టల్ మహిళా వార్డెన్ భర్త డీడీ ఇక్కడే కొనసాగేందుకు తనకు తెలిసిన ప్రజా ప్రతినిధులతో సిఫారసు లేఖలు ఇప్పించినట్లు తెలిసింది. అలాగే రాయదుర్గంలో పని చేసే ఓ ఎస్సీ హాస్టల్ వార్డెన్, కదిరి ప్రాంతంలో పని చేసే ఓ ఎస్సీ హాస్టల్ వార్డెన్, ఆయన సామాజిక వర్గానికి చెందిన వార్డెన్ల ద్వారా ఆయా ప్రజా ప్రతినిధులకు మాయమాటలు చెప్పి సిఫారసు లేఖలు ఇప్పించికున్నట్లు తెలిసింది. అంతే కాకుండా ఆ డీడీ ఓ మంత్రి సిఫారసు లేఖను కూడా తీసుకుని శనివారం విజయవాడకు వెళ్ళినట్లు తెలిసి ంది. అనంతపురం జిల్లాకు బదిలీ అయిన ఏలూరు డీడీ మధుసూదన్‌రావు శనివారం ఉదయమే రిలీవ్ అయినప్పటికీ ఈయనకు బదిలీ అయిన డీడీ ఫోన్ చేసి...ఈ జిల్లా ప్రజలు మంచి వారు కాదని, నాది పక్క జిల్లా కావడం తోనే నేను ఇక్కడ పని చేయగలుగుతున్నానని, నేను ఇక్కడే కొనసాగేందుకు ప్రయత్నం చేస్తున్నానని, అందువలన నువ్వు జాయిన్ కాకుండా రెండు రోజు లు ఆగాలని చెప్పినట్లు ఆ శాఖలోని పలువురు ఉద్యోగులు, వార్డెన్లు చర్చించుకుంటున్నారు. ఈయన ప్రవర్తన బాగాలేకపోవడంతో గతంలో కూడా ఒక సారి సస్పెండ్ అయ్యారు. మ రొక జిల్లాలో కలెక్టర్ సరెండర్ కూడా చేశారు. జేడీ కావాల్సి న ఈయన తన ప్రవర్తన వలనే ప్ర స్తుతం డీడీగానే కొనసాగుతున్నారంటే ఈయన ప్రవర్తన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈయనకు బదిలీ ఉత్తర్వులు వచ్చి నాలుగు రోజులు అవుతున్నప్పటికీ నేటికి ఉన్నతాధికారులు రిలీవ్ చేయకపోవడం గమనార్హం. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బదిలీ అయిన డీడీని వెంటనే రిలీవ్ చేసి, కొత్త డీడీ వెంటనే జాయిన్ కావడానికి చర్యలు తీసుకోవాలని ఆ శాఖలోని పలువురు ఉద్యోగులు, వార్డెన్లు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సి ందే.

# వైసిపి నాయకునిపై వైసిపి నాయకుల దాడి

## - సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు చేయడమే కారణం

హిందూపురం, జూన్ 4 ప్రభాతవార్త

సోషల్ మీడియాలో అభ్యంతరకరంగా పోస్టు చేశాడన్న కారణంతో వైసిపికి చెందిన ఫజులూర్‌రహిమాన్‌పై అదే పార్టీకి చెందిన నాయకులు దాడి చేశారు. వివరాలు ఇలా వున్నాయి. ఆదివారం మధ్యాహ్నం ఎంఎల్‌సి ఇక్బాల్‌కు టికెట్ ఇవ్వాలని కోరుతూ ముస్లింలు ర్యాలీ చేసిన తరువాత ఇదే అంశంపై ఏపి ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ వర్గీయుడైన ఆ పార్టీ మైనార్టీ కమిటీ మాజీ అధ్యక్షులు ఫజులూర్‌రహిమాన్ అభ్యంతరకరరీతిలో సాయంత్రం సోషల్ మీడియాలో పోస్టు చేశాడని తెలిసింది. ముస్లిం మతపెద్దలను కించపరిచేలా ఫజులూర్‌రహిమాన్ పోస్టు చేశాడన్న విషయం తెలుసుకున్న ఇక్బాల్ వర్గీయులు స్థానిక ఇందిరాగాంధీ సర్కిల్ సమీపంలో ఫజులూర్ రహిమాన్‌పై దాడి చేశారు. మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, చాంద్‌బాష, తదితరులు తమ నాయకునికి మద్దతు తెలిపిన మత పెద్దలను ఉద్దేశించి కించపరుస్తావా అంటూ తీవ్రస్థాయిలో ఫజులూర్‌రహిమాన్‌ను కొట్టారు. ఈ సమయంలో ఆ ప్రాంతంలో ఘర్షణ వాతావరణం నెలకొని జనం గుంపులు గుంపులుగా చేరడంతో సమా చారం తెలుసు కున్న ఒన్‌టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని ఫజులూర్ రహిమాన్‌ను స్టేషన్ కు తరలించారు. ఎంఎల్‌సి వర్గానికి చెందిన పార్టీ శ్రేణులు, తదితరులు పెద్దసంఖ్యలో వచ్చి ఫేస్‌బుక్‌లో పోస్టు చేసిన అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా వుం డగా ఇతర మతపెద్దలు, కౌన్సిలర్లు జోక్యం చేసుకుని పోలీసు కేసు వరకు కాకుండా మతపెద్దలకు క్షమాపణలు చెప్పిస్తామని పోలీసులతో మాట్లాడారు.

# అభివృద్ధికి మారుపేరు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

## - మేయర్ వసం నగరంలో రోడ్లన్నీ గుంతల మయంగా, చెత్తమయంగా మారాయి వాటిని మొదట పరిష్కరించు - బ్రిడ్జి ప్రారంభోత్సవంలో తలారి రంగయ్యకు పిలుపేది - బిసిలకు మీరిచ్చే గౌరవం ఇదేనా ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి - మీడియా సమావేశంలో పేర్కొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు

అనంతపురం అర్బన్, జూన్ 4 ప్రభాతవార్త

అభివృద్ధికి మారుపేరు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి నగరంలో ఎవరిని అడిగినా చెబుతారని తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆదివారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో తేదేపా నాయకులు, మైనార్టీ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ వన్నూరప్ప, ఈడిగ రాష్ట్ర సాధికారిక డైరెక్టర్ గోపాల్‌గౌడ్, తెలుగు యువత అధికార ప్రతినిధి పరుశురామ్‌లు మాట్లా డు తూ.. వైసీపీ చోటామోటా నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లా డాలని ప్రభాకర్‌చౌదరి చేసిన అభివృద్ధి ఏమిటో మేము సాక్షాదారాలతో సహా నిరూపిస్తామని, ఈ నాలుగు సంవత్సరాలకాలంలో మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే వెంకటట్రా మిరెడ్డి బిసిల ద్రోహిని, టవర్‌క్లాక్‌బ్రిడ్జి ప్రారంభోత్సవానికి ఎంపి తలారి రంగయ్యను ఆమ్వానించలేదని, కనీసం ఆయన ఫోటో కూడా ఫ్లెక్సిలో వేయలేదని, మీరు బిసిలకు ఇచ్చే గౌరవం ఇదేనా అన్నారు. అన్ని రకాల ప్రపోజల్స్ పంపి, సుభాష్ రోడ్డు, గుత్తి రోడ్డులకు నిధులు విడుదలకు ప్రభాక ర్‌చౌదరి కృషి చేస్తే అంతా నేనే చేశానని ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశా రు. ఈ నాలుగేళ్ల కాలంలో ఒక్క రోడ్డు తప్ప నువ్వు చేసిన అభి వృద్ధి ఏదైనా ఉందా, దానికే గొ ప్పలు చెప్పుకుంటున్నానని విమర్శించారు. మేయర్ వసీం ముం దు నీవు మాట్లాడేది నేర్చు కోవాలని, నగరంలో ఎక్కడ చూసినా రోడ్లు గుం తల మయంగా, చెత్తమయంగా, పందులకు ఆవాసంగా మారాయని వాటిని పరిష్కరించాలని పేర్కొన్నారు. కలెక్షన్ కింగ్ చింతక ుంట మధు నీ గురించి నీ వార్డు ప్రజలు ఏమనుకుంటున్నారో ముందు ఒకసారి తెలుసుకోవాలని పేర్కొన్నారు. నీ వార్డులో ఏదైనా బిల్డింగ్ నిర్మించాలంటే నీకు కమిషన్ ముట్ట చెప్పందే అప్రూవల్ ఇప్పించని నీవు ప్రభాకర్ చౌదరిని విమర్శించే స్థాయి నీకె క్కడిదన్నారు. నీకు అనంతపురం ప్రజలపై ప్రేమ ఉంటే మేము 80 శాతం పూర్తి చేసిన టిడ్కో ఇళ్ల మిగతా 20 శాతం పూరి తచేసి ప్రజలకు ఇప్పించాలన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

# రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో బలిజ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 4 ప్రభాతవార్త

అనంతపురం రాయలసీమ బలిజ మహాసంఘం ఆధ్వర్యంలో అనంతపురం ఉమ్మడి జిల్లాలో 2022-23 సంవత్సరంలో 10వతరగతిలో 550, 550పైన మార్కులు సాధించిన బలిజ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి భా పురస్కారాలు అందించారు. ఆదివారం నగరంలోని బాలాజీ కళ్యాణ మండపంలో సంఘం అధ్య క్షులు పాములరాయి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహి ంచిన అవార్డుల ప్రదానోత్స వ కార్యక్రమానికి నగర పాలక డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన 92 మంది బలిజ విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు అధిక మార్కులు సాధించడం అభినం దనీయమ న్నారు. చదువు సత్‌ప్రవర్తన, క్రమశిక్షణ మనిషి ఎదుగుదలకు తోడ్పడు తుందన్నారు. రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘం విద్యార్థులకు బలిజలకు ఏ విధమైన సహాయ అందించ డానికైనా సిద్దంగా వున్నామన్నారు. ఆర్థికంగా సాంఘికంగా రాజకీయంగా బలిజ కులస్తులు ఎదగాలన్నారు. సంఘం గౌరవాధ్యక్షులు బళ్లారి వెంటరాముడు మాట్లాడుతూ విద్య మనిషి జీవి తాన్ని ఉన్నతంగా మారుస్తుం దని విద్యకు వున్న విలువ ఎన లేనిదని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పున్నం విజయ భాస్కర్, జివి రమణ, శ్రీనివాసులు, రామకృష్ణ, నాగేంద్ర, నాగేంద్ర ప్రసాద్, రవికుమార్, ట్రెజరర్ కోనేటి సాయిప్రసాద్, యూత్ ప్రెసిడెంట్ రమేష్, లలిత కళా పరిషత్ కార్యదర్శి అడ్వకేట్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ప్రతిభా పురస్కారం అందచేస్తున్న దృశ్యం

# కేశ ఖండన కార్యక్రమానికి హాజరైన దండు శ్రీనివాసులు



కార్యకర్తలతో మాట్లాడుతున్న దండు శ్రీనివాసులు

శింగనమల, జూన్ 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని పోతు రాజు కాలువ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చింతకాయల బాలముని మనవడు నిహాంత్ కేశ ఖండన కార్యక్రమానికి ఆది వా రం తెలుగు యువత రాష్ట్ర అది.కార ప్రతినిధి దండు శ్రీనివా సులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా చిన్నారి నిహాంత్‌ను ఆశీ ర్వదించారు. ఆయ నతోపాటు టీడీపీ నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపి టిసి కుళ్లాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, శ్రీరాములు, లక్ష్మినారాయణ, బండి పరుశురామ్, తలారి తిప్పన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరమణ, రంగస్వామి, దండు సతీష్, జంగంశెట్టి నవీన్, ప్రసాద్, జింకల కృష్ణయ్య, మాసుల మల్లికార్జున తదితరులు హాజరయ్యారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే తాటతీస్తాం

## - ఆటోడ్రైవర్లకు ఎస్‌ఐ రూపేంద్ర బాబు హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఎస్కేయూ,జూన్ 4,ప్రభా తవార్త: ఆటో డ్రైవర్లు నిబం ధనలు ఉల్లంగిస్తే తాటతీ స్తామని ఇటుకలపల్లి ఎస్‌ఐ రూపేద్ర బాబు హెచ్చరించారు. ఆదివారం ఇటుకలపల్లి పిఎస్ పరిధిలోని ఆటో డ్రైవర్లతో ఎస్సై రూపేంద్ర బాబు సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియమ నిబంధనల ప్రకారం ఆటోలు నడపాలని,ఆటో డ్రైవర్లు యూనిఫామ్ విధిగా ధరించాలని,ఆటోలను వరుసలో ఉంచుకోవాలని ,డ్రైవింగ్ లైసెన్స్,లైసెన్స్‌తో పాలు పోలీసులు అందించే స్టిక్కర్ కచ్చితంగా ఉండాలని పేర్కొన్నారు.ఓవర్ లోడుతో ప్రయానిస్తే,డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు చేసి, ఆటోలను సీజ్ చేస్తామన్నారు.నిబంధలను పాటిస్తే ప్రమాదాలు జరగకుండా జాగ్ర త్త పడొచ్చు అని ఇవాల కాలంలో ఆటో ప్రమాదాలు ఏక్కువుగా జరుగుతునా ్నయని, నిబంధనలు పాటించి జాగ్రత్తగా నడుపుకోవాలని సూచిం చారు.కార్యక్ర మంలో ఇటుకలపల్లి పిఎస్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నారు.